# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 26 ఫిబ్రవరి 2025 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 8




ప్రజా సంక్షేమమే కాంగ్రెస్

# ప్రభుత్వ లక్ష్యం

## కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ప్రజలతో కలిసి వారి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం పలు ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మన రాష్ట్రాన్ని ఆధునిక రంగంలో అగ్రగామిగా నిలుపెందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చాలా కృషి చేస్తున్నారని అన్నారు. ప్రపంచ దేశాల నుండి పెట్టుబడులని ఆకర్శించి హైదరాబాద్ మహా నగరాన్ని టెక్నాలజీ హబ్‌గా మార్చడమే ముఖ్యమంత్రి ,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేసిందన్నారు. ప్రజా పాలనలో ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. నియోజకవర్గం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, నాయకులు,సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.





## అక్రమ కబ్జాలు

# తొలగింపు

- జేసీబీతో ఆక్రమణ తొలగించి ప్రభుత్వ భూమి స్వాధీనం
- ప్రభుత్వ భూమి కబ్జాచేస్తే కఠినచర్యలు తీసుకుంటాం
- హెచ్చరించిన ఎమ్మార్వో కృష్ణయ్య

**చేవెళ్ల, ఫిబ్రవరి 25(నినాదం న్యూస్):** ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో కృష్ణయ్య అన్నారు.మంగళవారం చేవెళ్ల మండలపరిధిలోని కమ్మెట రెవెన్యూ సర్వే నెంబర్ 270 లో సుమారు 2 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది. ఈ విషయం తెలుసుకున్న చేవెళ్ల ఎమ్మార్వో కృష్ణయ్య ఆదేశాలమేరకు రెవెన్యూ అధికారులు ఆర్ఐ మోహన్ సిబ్బందితో కలిసి కబ్జాకు గురైన ప్రభుత్వ భూమి చుట్టూ వేసిన సిమెంట్ పలకలను జెసీబీతో తొలగించి కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనపరుచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో కృష్ణయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములు కబ్జా చేసిన వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని ఎమ్మార్వో కృష్ణయ్య హెచ్చరించారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే, ఎక్కడైనా ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనట్టు తమ దృష్టికి వస్తే విచారణ చేపట్టి, ప్రభుత్వ భూమి కబ్జా చేసినట్టు తేలితే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని మిగతా2లో



## పర్యావరణం ప్రాముఖ్యతపై..

# అవగాహన

**జమ్మికుంట, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలంలోని తనుగుల ప్రభుత్వ పాఠశాలలో పర్యావరణం యొక్క ప్రాముఖ్యత గురించి జరిగిన కార్యక్రమంలో నేల, నీరు, వాయు యొక్క ఉపయోగాలు వాటి పరిరక్షణ గురించి విద్యార్థులకు జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కె.వికే శాస్త్రవేత్త మహేష్ మాట్లాడుతూ నేల యొక్క పరిరక్షణ గురించి తెలుసుకున్నట్లయితే మన ఇంట్లో బయట ఈ చెత్తాచెదారం మొత్తము ముఖ్యంగా ప్లాస్టిక్ అధికంగా వాడినప్పుడు నేల యొక్క సారం అనేది తగ్గుతూ ఉంటుందని తెలిపారు. రైతులు పొలంలో కావాల్సిన దానికంటే అధిక మోతాదులో పురుగుమందులు గాని ఎరువులు గాని రసాయనక ఎరువులు గాని వేయడం వల్ల నేల సారం తగ్గుతుంది. దానివల్ల మనకు పంట దిగుబడి తగ్గి రానున్న రోజుల్లో ప్రమాదంగా మారుతుందని అవగాహన కల్పించారు. ఈ విధంగా రాకుండా ఉండడానికి మిగతా2లో

## రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి..

# ఏర్పాట్లు పూర్తి

- ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**వైరా, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** మహాశివరాత్రి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు జరుగు జాతరకు అంగరంగ వైభవంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క స్వగ్రామం స్నాన లక్ష్మీపురం గ్రామంలో మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఉత్సవాలకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నందిని దంపతులు రాకతో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. నేడు జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు ఆలయ కమిటీ పూర్తి చేశారు. దాంట్లో భాగంగా అన్ని రోడ్లను ప్రజలకు సౌకర్యం గా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు, పోలీస్ అధికారులకు సూచించారు. వైరా సాయిబాబా టెంపుల్ పక్క నుంచి స్నానాల లక్ష్మీపురానికి ఏర్పాటుచేసిన రోడ్డును ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పరిశీలించి ఇరువైపులా రోడ్ సైడ్ వైన్డింగ్ చేసి దుబ్బ లేవకుండా క్యూరింగ్ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు.ఆ రోడ్ లో కాలినడకన నడుచుకుంటూ కొంత దూరం వెళ్లారు. అలాగే స్నానాలు లక్ష్మీపురంలో మా శివరాత్రి వేడుకల ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, యడ్లపల్లి వీరయ్య చౌదరి, దొడ్డ పుల్లయ్య, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, మురంపూడి మధు, పఠాన్ జాన్, ధరావత్ శంకర్ నాయక్, తదితర పాల్గొన్నారు.

## అక్రమ కబ్జాలు తొలగింపు

(మొదటిపేజీ తరువాయి..)

హెచ్చరించారు. మండలపరిధిలో ప్రభుత్వ భూములపై నిఘాపెంచుతామని, ప్రభుత్వ భూములకు హద్దులు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో ఎక్కడైన ప్రభుత్వ భూములను కబ్జా చేసిన్నట్లు తేలిస్తే రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ఎవరైన పదేపదే భూములను కబ్జా చేసినట్లు తేలిస్తే వారిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ఉచిత కంటి వైద్యపరీక్షలు





**దమ్మపేట, ఫిబ్రవరి 25(నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని విజన్ సెంటర్ వద్ద దమ్మపేట లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్ కంటి ఆసుపత్రి వైరా వారిచే ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 110 మందికి కంటి పరీక్షలో నిర్వహించగా 20 మందికి కంటి ఆపరేషన్ గుర్తించినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ దమ్మపేట అధ్యక్షుడు అంకత ఉమామహేశ్వరరావు, దారా యుగంధర్, రాచురి వేణుగోపాల్, కక్కిరాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణం ప్రాముఖ్యతపై అవగాహన

(మొదటిపేజీ తరువాయి..)

మనం జీవన ఎరువులు ఈ సేంద్రియ ఎరువులని మనము ఎక్కువ పొలాలకు వేసినట్లయితే భూమి యొక్క సారం పెరుగుతుంది. నిత్యవసరాల్లో అధికంగా మనకు నీరు అనేది ప్రధానమైనది .ఎందుకంటే మన నేలపైన డెబ్బై శాతం. నీరుతో ఆక్రమించబడింది అలాగే మన శరీరంలో చూసినా కూడా మనకు 90 శాతం మీరే ఉంటుంది. ఇంటిలోని వ్యర్థాలను గాని ఈ పంట పొలాల వాడే వ్యర్థాలను గాని పెద్ద పెద్ద కంపెనీల ద్వారా వచ్చే వ్యర్థాలని మనం నేరుగా మంచినీటిలోకి వదలడం వల్ల నీరు కలుషితం అనేది జరుగుతుంది. ఈ విధంగా కలుషితమైన నీరు మనము తీసుకోవడం ద్వారా మనుషుల యొక్క ఆరోగ్యమే పాడు కావడంతోపాటు జలచరజీవుల యొక్క ఆరోగ్యం దెబ్బతింటుంది.

వాయువు ఈ గాలి ప్రస్తుత కాలంలో రైతులు ఈ మిగిలిపోయిన పంట వ్యర్థాలను వరి కొయ్యలను కాల్చి వేస్తున్నారు. దాని ద్వారా ఈ వాయు కాలుష్యం అధికమై మానవ మనగడ సాగించడానికి వీరు లేకుండా వాతావరణ కాలుష్యం అనేది జరుగుతుందని తెలిపారు. దానివల్ల మనకు గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ లాంటి పొల్యూషన్ గా అవుతుంది. అకాల వర్షాలు అలాగే ఉష్ణోగ్రత పెరుగుదల కావడం వల్ల మానవ మునగడకు ఇబ్బందికరంగా మారుతుందని ఇదంతా జరగకుండా ఉండడానికి మనము ఈ వరి కోయ్యలను పంట వ్యర్థాలను గాని అలాగే ఈ ఫ్యాక్టరీ ద్వారా రిలీజ్ అయ్యే వ్యర్థాలను గాని నేరుగా గాలిలోకి వదలకుండా మనము కొన్ని జాగ్రత్తలు వహించి ఈ వరి కొయ్య కాలనీ దాంతో చేసి అదే మిగతా పంట వ్యర్థాలను కూడా బయోపికెట్స్ కిందగా మార్చి మనం వాడుకున్నట్లయితే ఈ వాయు కాలుష్యాన్ని తగ్గించొచ్చు. అనంతరం ముఖ్య అతిథులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వర్ణమయి, ప్రైమరీ హై స్కూల్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, తనుగుల ఏఈఓ అచ్యుత్, కార్యదర్శి శ్రీకాంత్ ఉన్నారు.



# అనాలోచిత నిర్ణయాల వల్లే నీటికష్టాలు





- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆగ్రహం
- ట్యాంకర్ యజమానుల సమస్యలపై చర్చలు

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట కార్పొరేషన్ ప్రజలు ఎదుర్కొంటారని నీటి సమస్యలకు ప్రభుత్వ విధానాలే కారణమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ షబ్బీపూర్ రాజు ప్రభుత్వ విధానాలను దియబట్టారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో నిత్యం ప్రజల దాహార్తిని తీర్చుటకు నీటిని సరఫరా చేస్తున్న టాంకర్ యజమానులు మంగళవారం ఎమ్మెల్సీ శంబిపూర్ రాజును కలిసి సమస్యలను వివరించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొత్త ఆంక్షలతో టాంకర్ యజమానులను వేధిస్తోందని, అందువల్లే నీటి సరఫరాను ఆపేశామని డ్రైవర్లు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్సీ ట్యాంకర్ల యజమానులు, డ్రైవర్ల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్సీ వెంటనే అధికారులతో మాట్లాడారు. ప్రభుత్వానికి, అధికారులకు ముందు చూపులేకపోవడం వల్లే నీటి కొరత ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోటార్లకు మీటర్లు పెట్టాలని ఒత్తిడి తేవడం, ట్యాంకర్లకు అదనంగా ఫీజులు కట్టాలని బెదిరించడం ఏమిటని నిలదీశారు. ట్యాంకర్ల యజమానులు వేల రూపాయల డిపాజిట్లు కట్టాలని ఆంక్షలు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వేసవి ఎండల తీవ్రత పెరిగి నీటి కొరత ఏర్పడిన ఈ సమయంలో ఈ ఆంక్షలు ప్రజలకు మరిన్ని నీటి కష్టాలకు కారణం అవుతోందన్నారు. ప్రభుత్వం, అధికారులు ముందుచూపుతో వ్యవహరిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ప్రభుత్వం నీటిని సరఫరా చేయకపోగా ప్రజలకు ప్రైవేట్ ట్యాంకర్లు అందుబాటులో లేకుండా చేయడం దారుణమని మండిపడ్డారు. ప్రభుత్వం చేయలేని పనిని ట్యాంకర్లు చేస్తుంటే అడ్డుకోవడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. వెంటనే ట్యాంకర్లపై ఒత్తిడి మానేసి ప్రజల నీటి కష్టాలను తొలగించాలని ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ప్రభుత్వానికి సూచించారు.

# వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యార్థులతో కలెక్టర్ గౌతమ్

### పదవ తరగతి తరువాత భవిష్యత్‌పై సూచనలు

### విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ గౌతమ్







**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి25(నినాదం న్యూస్)**

కృషి, పట్టుదల, క్రమశిక్షణే మీ విజయానికి కారణమని, పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించి, భవిష్యత్తు లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఇదే స్ఫూర్తితో చదువుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం విద్యార్థులకు బోధించారు. మంగళ వారం షామీర్పేట్ మండలంలోని తుర్కపల్లి లో గల కూకట్పల్లి జూబ్లీహిల్స్ కుత్బుల్లాపూర్ నాంపల్లి లకు కలిపి నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ జ్యోతిబా పూలే, బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ (బాలుర) స్కూల్, జానియర్ కాలేజీని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ కృషి, పట్టుదల, క్రమశిక్షణతో పదవ తరగతిలో విజయం సాధించి భవిష్యత్తులో ఏమి చదవాలి అనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆదిశగా ముందుకు వెళ్లాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం విద్యార్థులకు సూచించారు. పదవ తరగతిలోని ప్రతి విద్యార్థితో ముచ్చటించారు. భవిష్యత్తులో ఏమి చదువుతారని, ఏగ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. విద్యార్థులతో కలిసి కలెక్టర్ రాత్రి భోజనం చేశారు. భోజన శాలలో టేబుల్లు, కుర్చీలు విద్యార్థులకు సరిపడా ఏర్పాటు చేయాలని కలెక్టరు ప్రిన్సిపల్ కు సూచించారు. తరగతి గదులలో పనిచేయని ఫ్యాన్లను వెంటనే మరమ్మతు చేయించాలని ప్రిన్సిపల్ను ఆదేశించారు మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈరోజు మెనులో ఏమి వండారని వంటలను పరిశీలించారు. స్కూలు కాలేజీ కలిపి మొత్తం ఎంత మంది విద్యార్థులున్నారని, ఇంటర్ లో ఏఏ గ్రూపులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ మార్కులను సాధించే విద్యార్థులకు భవిష్యత్తులో చదువుకునే కోర్సులపై మార్గదర్శకం అందిస్తూ వారికి అవసరమైన స్టడీ మెటీరియల్ను అందుబాటులో ఉంచాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహాసీల్దారు యాదిరెడ్డి ఎంపీడీవో మమతా బాయ్ డి సి ఓ రాజేష్ ఆర్ సి ఓ వెంకటేశ్వరరావు ప్రిన్సిపల్ శీలా, తదితరులు పాల్గొన్నారు.

# ఎండాకాలం జరభద్రం

**- భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్**



**మహేశ్వరం, ఫిబ్రవరి 25 నినాదం న్యూస్) :** వేసవికాలం మొదలవ్వడంతోనే ఎండలు దంచి కొడుతున్నాయని భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూ దు చౌహాన్ అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మార్చి రెండో వారానికే నిప్పులు చిమ్ముతున్న భానుడితో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఫిబ్రవరి నెలాఖరు వరకు కూడా కనిష్టస్థాయిలోనే నమోదైన ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. రోజు రోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మండుతున్న ఎండలతో తల్లడిలుతున్న జనాలు జాగ్రత్తలు ముఖ్యం అంటున్న వైద్యులు వేసవికాలం మొదలవ్వడంతోనే ఎండలు దంచికొడుతున్నాయి. మార్చి రెండో వారానికే నిప్పులు చిమ్ముతున్న భానుడితో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఫిబ్రవరి నెలాఖరు వరకు కూడా కనిష్ఠ స్థాయిలోనే నమోదైన ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. మార్చి నెల ప్రారంభం నుంచి కనిష్ఠ ఉష్ణోగ్రతలు 20 నుంచి 25 డిగ్రీల వరకు నమోదయ్యాయి. పెరిగిన ఎండ తీవ్రతతో ప్రజలంతా ఉపశమన చర్యలపై దృష్టి సారించారు. ఉదయం తొమ్మిది గంటలు దాటిందంటే ప్రజలు ఇండ్ల నుంచి బయటకు వెళ్లేందుకు జంకుతున్నారు. సాయంత్రం సమయంలో తమ తమ పనులను పూర్తి చేసుకుంటున్నారు. వేసవి తీవ్రత పెరుగుతున్నందున తప్పనిసరిగా ఇండ్ల నుంచి బయటికి వచ్చేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెళ్లాల్సి వస్తే గొడుగులు, టోపీలు, స్కార్ఫ్ లను తలపై ధరించాలని పేర్కొంటున్నారు. మార్చి నెలలోనే ఈ విధంగా ఉం టే రానున్న ఏప్రిల్, మే నెలల్లో ఎండల తీవ్రత ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఎండవేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు నీటిశాతం ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకో వాలని వైద్యులు సూచిస్తున్నారు. ఎండలో ఎక్కువగా తిరిగినప్పుడు కొబ్బరిబొండం, నిమ్మరసం, చెరుకురసం, పండ్లు తీసుకోవడంతోపాటు వోఆర్ఎస్ను వాటర్లో కలుపుకొని తాగితే మంచిదని, అదేవిధంగా హైదరాబాద్ జిల్లాలో విద్యుత్ వాడకం కూడా క్రమంగా పెరుగుతున్నది. ఎండవేడిమి పెరుగుతున్నా కొద్దీ గృహ అవసరాలకు కరెంట్ వినియో గం అమాంతం అధికమవుతున్నది. ఫ్యాన్లు, ఫ్రిజ్లు, ఏసీలు ఇలా రకరకాలుగా వేడిమి నుంచి దాదా ఉపశమనానికి ప్రజలంతా సిద్ధం కావడంతో విద్యుత్ డిమాండ్ ఎండలో కండ్లు జరభద్రం.. ఎండలో ఎక్కువగా తిరిగితే కండ్లకు అలసట వస్తుంది. కండ్ల చుట్టూ నల్లచారలు ఏర్పడుతాయి. అతినీలలోహిత కిరణాల నుంచి రక్షణకు కండ్లజోళ్లను ధరించాలి. తరచూ చల్లని నీటితో కండ్లను శుభ్రం చేసుకుంటూ ఉండాలి. వేడి గాలికి కూడా కండ్ల జోళ్లు రక్షణగా పనిచేస్తాయి. కేశాల రక్షణకు.. జుట్టుపై తీవ్ర ప్రభావం చూపుతాయి. వాటివల్ల జుట్టు పేలవంగా తయారయ్యే ప్రమాదముంది. బయటికి వెళ్లేటప్పుడు స్కార్ఫ్ కట్టుకోవాలి. చల్లటి నీటితో స్నానం చేయాలి. వేసవిలో జుట్టుకు రోజుకు రెండుసార్లు నూనె రాయాలి. ఎండకు చెమట అధిక వచ్చే అవకాశముందున్నందున వెంట్రుకలను కాపాడుకోవడం కోసం జాగ్రత్తలు పాటించాలి.

**మధ్యాహ్నం సమయంలో.. పిల్లలు ఎండను తట్టుకోలేరు.**

వేసవిలో తల్లిదండ్రులే వారికి గొడుగులా రక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. సమయంలో" ఆడుకునేందుకు అనుమతించొద్దు క్రీడలు ఆడేందుకు సాయంత్రం సమయాల్లో పంపించాలి ఫుడ్ తినకుండా చర్యలు తీసుకోవాలి. ఎక్కువగా నీరు, పండ్ల రసాలు, మజ్జిగ, అంబలి తాగిస్తూ ఉండాలి.

**చర్మాన్ని కాపాడుకోవాలి**

**ఎండాకాలంలో చర్మ సంబంధ వ్యాధులు ఎక్కువగా వస్తాయి.**

అందువల్ల నిర్లక్ష్యం చేయొద్దు. అత్యవసర పరిస్థితుల్లో ఎండలో బయటికి వెళ్లాల్సి వస్తే గొడుగు లేదా టోపీని తీసుకెళ్లాలి. సాధ్యమైనంత వరకు ప్రయాణాలను సాయంత్రానికి వాయి దా వేసుకోవాలి. ఆభరణాలు ధరించే వారికి మెడచుట్టూ చెమట కారణంగా అలర్జీ వచ్చే అవకాశం ఉన్నందున.. ఎండాకాలంలో ఆభరణాలను ధరించకపోవడమే మంచిది. శరీరాన్ని పరిశుభ్రంగా ఉం చుకోవాలి. ప్రతిరోజూ రెండుసార్లు స్నానం చేయా లి. ఉతికిన బట్టలనే ధరించాలి. కాచి, వడబోసిన నీటిని తాగాలి. వేసవిలో క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.

**వేసవిలో ఆహారం..**

పోషక విలువలు ఉన్న ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి. మద్యం, కాఫీ, టీ, ధూమపానానికి దూరంగా ఉండాలి. మసాలాలు తగ్గించాలి. కొవ్వు పదార్థాలకు దూరంగా ఉండాలి. చికెన్, మటన్ వంటి వాటిని వేసవిలో తినకపోవడమే మంచిదన్నారు. తరచూ నీటిని తీసుకోవాలి ఎండల తీవ్రత పెరుగుతుండటంతో ఉపశమనం పొందేందుకు. ప్రజలు తరచూ నీటిని తీసుకోవాలి. సాధ్యమైనంత వరకు ఎండలో తిరగొద్దు. అత్యవసర పరిస్థితుల్లో వెళ్లాల్సి వస్తే గొడుగు లేదా టోపీలను ధరించాలి. ఎండలో బయటకెళ్తే కొబ్బరిబొండం, పండ్లు, వోఆర్ఎస్ ప్యాకెట్లను నీటిలో కలిపి తీసుకోవాలి.

## అంగరంగ వైభవంగా ముస్తాబైన..

# కురవి వీరభద్రుడి ఆలయం

- **భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసాము**
- **అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వీరభద్రుని దర్శించుకోవాలి**
- **కురవి ఆలయ ఈఓ సత్యనారాయణ**





**డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 25(నినాదం న్యూస్) :** మహబూబాద్ జిల్లా కురవి మండలంలోని వీరభద్ర స్వామి ఆలయం మహాశివరాత్రికి సుందరంగా ముస్తాబయింది... కురవి దాని సంస్కృతికి ప్రత్యేకమైనది.. వీరభద్ర స్వామి,భద్రకాళి ఆలయం ప్రసిద్ధి చెందాయి.భగవంతుని ఆశీర్వాదం పొందడానికి చాలామంది గిరిజనులు మరియు గిరిజనేతరులు ఆలయానికి వస్తారు.. కురవి లోని మహాశివరాత్రి పండుగను అతిపెద్ద పండుగగా జరుపుకుంటారు.. రెండు తెలుగు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకుంటారు... కురవి ఆలయ ఈవో సత్యనారాయణ విలేకరులతో మాట్లాడారు. కురవి భద్రకాళి వీరభద్రుని ఆలయము మహాశివరాత్రిని పురస్కరించుకొని అంగరంగ వైభవంగా ముస్తాబు చేయడం జరిగిందన్నారు..25-2-2025 నా అంకురార్పణ, 26 నా మహాశివరాత్రి స్వామివారి కల్యాణ మహోత్సవం, 01-03-3025 నాడు తెప్పోత్సవము, 3 వ తారీఖున రథోత్సవము,4 వ తారీకున బండ్లు తిరుగుట,ఐదవ తారీఖున త్రిశూల స్నానం,నాగవెల్లి, ఆరవ తారీఖున పవళింపు సేవ, పదవ తారీఖున పార్వతి రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం, 12వ తారీకున 16 రోజుల పండుగ నిర్వహించడం జరుగుతుందన్నారు..భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం కలగకుండా అన్ని ప్రభుత్వ డిపార్ట్మెంట్ల అధికారుల సమన్వయంతో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు...

**లిరైళ్ల మార్గం**

మహబుబాబాద్ రైలు ద్వారా భారతదేశంలోని అన్ని ప్రధాన నగరాలకు బాగా అనుసంధానించబడి ఉంది. కాజిపేట-విజయవాడ మార్గంలో మహబుబాబాద్ రద్దీగా ఉండే రైల్వే స్టేషన్లలో ఒకటి.కాజిపేట్ జోనల్ / డివిజనల్ ప్రధాన కార్యాలయం. కాజిపేట / వరంగల్ మహబుబాబాద్ నుండి సుమారు 70 కిలోమీటర్ల దూరంలో ఉంది మరియు ఇది ఒక ప్రధాన రైల్వే జంక్షన్, ఇందులో డీజిల్-ఎలక్ట్రిక్ లోకోమోటివ్ సౌకర్యం కూడా ఉంది.కాజిపేట్ను గేట్వే టు నార్త్ ఇండియా అని కూడా అంటారు.ఈ స్టేషన్లో ఆగిపోయే ప్రసిద్ధ రైళ్లలో చార్మినార్ ఎక్స్ప్రెస్, పద్మావతి ఎక్స్ప్రెస్,శాతవాహన ఎక్స్ప్రెస్,ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్, సింహపురి ఎక్స్ప్రెస్,గోల్కొండ ఎక్స్ప్రెస్,నవజీవన్ ఎక్స్ప్రెస్,దక్షిణా ఎక్స్ప్రెస్ మొదలైనవి ఉన్నాయి.ఇది వరంగల్ నుండి 61 కిలోమీటర్లు ఖమ్మం నుండి 47 కిలోమీటర్ల దూరంలో ఉంది.

**రోడ్డు మార్గం**

ఇది మహబుబాబాద్ బస్ స్టేషన్ నుండి 11 కిలోమీటర్ల దూరంలో ఉంది.సిటీ బస్సులు, లగ్జరీ బస్సులు మహబుబాబాద్ బస్ స్టేషన్ నుండి లభిస్తాయి.మహబుబాబాద్కు కనెక్టివిటీ: మహబుబాబాద్ (సాధారణంగా మరియు అనధికారికంగా మనుకోట అని పిలుస్తారు), ఇది భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలోని మహబుబాబాద్ జిల్లాలో ఒక ప్రదేశం లేదా ప్రదేశం యొక్క అధికారిక పేరు. మహబుబాబాద్ రాష్ట్ర రాజధాని హైదరాబాద్కు ఈశాన్యంగా 180 కి.మీ. ఉంది... సూర్యాపేట,ఖమ్మం, నలుమూలల జిల్లాల నుండి భక్తుల సౌకర్యం బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు...

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**- 40 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణం**

**- సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య**



**చేవెళ్ల ఫిబ్రవరి 25(నినాదం న్యూస్):** గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యం అని శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు.సోమవారం చేవెళ్ల నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే కాలే యాదయ్య శంకుస్థాపన స్థాపన కార్యక్రమాలు చేపట్టారు. చేవెళ్ల మండల పరిధిలోని ఖానాపూర్, రేగడి ఘనపూర్, ఇంద్ర రెడ్డి నగర్ (నాంచేరి) గ్రామాల్లో సుమారు ?40 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల కు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, వాటిని తీర్చేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరుతూ, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, గ్రామాలను అభివృద్ధి పదంలో నడిపించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్,వైస్ చైర్మన్ బేగరి రాములు మ్యాడిమ్యాల పి ఎస్ ఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి టిపిఎస్సి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి పాముల గోపాల్ రెడ్డి పడాల ప్రభాకర్ గిరిధర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ యువజన అధ్యక్షులు మోత్కుపల్లి మహిపాల్ కార్తీక్ రెడ్డి మొహమ్మద్ జహంగీర్ రాజు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు కాంగ్రెస్ కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆ కార్యదర్శిపై అంత కరుణ ఎందుకో

- ఉన్నతాధికారుల తీరుపై అనుమానాలు
- జిల్లా ఉన్నతాధికారి కొమ్ముకాస్తున్నాడని విమర్శలు
- దేవ రహస్యం ఏంటో అని చర్చ

**మంగపేట, ఫిబ్రవరి25 (నినాదం న్యూస్) :** ఆ కార్యదర్శి గతంలోములుగు మండలంలోని ఓ గ్రామ పంచాయతీలో విధులు నిర్వహించిన సమయంలో లక్షలాది రూపాయలు దుర్వినియోగ చేసినట్లు తేలినా, ప్రస్తుతం మంగపేట మండలంలో విధులు నిర్వహించిన ఓ రెండు గ్రామపంచాయతీలలో అవినీతి, అక్రమాలకూ పాల్పడ్డట్లు కళ్ళకు కట్టినట్లు కనపడుతున్నా జిల్లా ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు విమర్శలు వినవస్తున్నాయి. సదరు కార్యదర్శి చేసిన అవకతవకలు, అక్రమాలకు ఆయా గ్రామ పంచాయతీలకు సంబందించిన ఖజానా ఖాళీ అయిందని తెలుస్తుంది. జీపీ నిధులను సద్వినియోగం చేసుకోకపోగా సదరు కార్యదర్శి తప్పుడు బిల్లులు చూపుతూ, చేయని పనులకూ చెల్లింపులు, లేని ధరలకు కొనుగోళ్లు ఇలా ఇష్టారాజ్యంగా వ్యవహరించి, నిధులను అందిన కాడికి పక్కదారి పట్టించి సర్కార్ సొమ్మును తన జేబులో వేసుకున్నట్లు ఆ శాఖలోని కొందరు ఉద్యోగులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడంతో సదరు కార్యదర్శి విధులు నిర్వహించిన పంచాయతీలలో దస్త్రాల ( రికార్డులు, రిజిస్టర్లు ) నిర్వహణ సక్రమంగా లేదని తెలుస్తుంది. సదరు కార్యదర్శి చేసిన అక్రమాలు, అవకతవకలు బయటపడుతున్నా నగదు రికవరిపై, శాఖాపరమైన చర్యలు తీసుకోవడంలో జిల్లా ఉన్నతాధికారులు మీనమేషాలు లెక్కిస్తూ ( ఒక రకంగా చెప్పాలంటే ప్రత్యేక అభిమానం చూపిస్తూ ) కాలయాపన చేస్తున్నారనే విమర్శలు వినవస్తున్నాయి. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామ పంచాయతీలో కనీసం 36 దస్త్రాలను ( రికార్డులను, రిజిస్టర్లను ) నిర్వహించాల్సి ఉంటుంది. కానీ సదరు కార్యదర్శి రికార్డులను, రిజిస్టర్లను ముఖ్యంగా క్యాష్ బుక్ ను కూడా సక్రమంగా నిర్వహించలేదనే విమర్శలున్నాయి. సదరు కార్యదర్శి ములుగు మండలంలో పని చేసిన ఓ గ్రామ పంచాయతీకి సంబంధించిన రికార్డులను, రిజిస్టర్లను ఓ ఎంపీడీఓ పరిశీలించగా సుమారు తొమ్మిది లక్షలు వరకు నిధులు దుర్వినియోగం అయినట్లు వెల్లడవడంతో సదరు ఎంపీడీఓ సుమారు తొమ్మిది లక్షలు వరకు నిధులు దుర్వినియోగం అయినట్లు రిపోర్ట్ ఇవ్వగా సదరు కార్యదర్శికి అండగా ఉండే ఓ జిల్లా అధికారి ఆ రిపోర్ట్ ను పరిగణలోకి తీసుకోకుండా, వెలుగులోకి రానివ్వకుండా తొక్కిపట్టినట్లు ప్రచారం జరుగుతుంది. అంతే కాకుండా మరో మారు రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించి రిపోర్ట్ ఇవ్వమని ఓ మహిళా కార్యదర్శిని ఆదేశించగా సదరు మహిళా కార్యదర్శి చేసిన విచారణలో నాలుగు లక్షల నలభై వేల రూపాయలు నిధులు దుర్వినియోగం అయినట్లు తేలగా సదరు మహిళా కార్యదర్శి రిపోర్ట్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతుంది. కాగా గ్రామ పంచాయతీకి సంబందించిన లావాదేవీలను తనిఖీ చేసే ఆడిటర్ సైతం ఆ గ్రామ పంచాయతీలో లక్షలాది రూపాయలు నిధులు దుర్వినియోగం ( హ్యాండ్ క్యాష్ ) ఆన్ లైన్ లో సైతం ఉంచినట్లు తెలుస్తుంది. సదరు కార్యదర్శి చేసిన అవకతవకలు, అక్రమాలు పెద్ద ఎత్తున బయట పడుతున్నా సదరు కార్యదర్శిపై పంచాయతీ రాజ్ జిల్లా ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక ఉన్న "దేవ" రహస్యం ఏంటో అర్థం కావడం లేదని, ఇప్పటికైనా సదరు కార్యదర్శిపై జిల్లా ఉన్నతాధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకుంటారో లేక ప్రత్యేక అభిమానం చాటుకుంటారో చూడాలి అని పంచాయతీరాజ్ విభాగానికి చెందిన ఉద్యోగులలో, సిబ్బందిలో చర్చ జరుగుగుతుంది.

## కొత్త సవాళ్ళని ఎదుర్కొనేలా

# విద్యా వ్యవస్థ మారాలి

- వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆల్దాస్ జానయ్య



**మహేశ్వరం, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్) :** మారుతున్న సామాజిక,ఆర్థిక పరిస్థితులు, పట్టణీ కరణ ,వాతావరణ మార్పులు,కుటుంబ,వ్యక్తిగత పరిస్థితుల కారణం గా అనేక కొత్త సవాళ్ళు ఎదురవుతున్నాయని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆల్దాస్ జానయ్య అన్నారు.వాటిని ఎదుర్కొనే విధం గా ప్రస్తుత విద్యా వ్యవస్థ లేదని ఆయన అభిప్రాయపడ్డారు.వ్యక్తి సంతులన జీవితం సాగించే విధానాలు అలవర్చుకునేలా విద్యావ్యవస్థ మారాలని ఆయన సూచించారు.ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ అడ్వాన్సుడ్ ఫాకల్టీ ట్రెనింగ్ ఇన్ కమ్యూనిటీ సైన్స్,పోస్ట్ గ్రాడ్యుయేట్ రీసెర్చ్ సెంటర్ 21 రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ఈ రోజు ప్రారంభించి ముఖ్య అతిథి ప్రసంగం చేసారు.మానసిక మరియు పోషకాహార నాణ్యతలు, వ్యక్తి వికాసం పై ఉండే ప్రభావం అన్న అంశం పై నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమం లో వివిధ రాష్ట్రాల వ్యవసాయ,ఉద్యాన విశ్వవిద్యాలయాల బోధన సిబ్బంది పాల్గొంటున్నారు. ఏ వృత్తి లో ఉన్న వారైనా నిత్యం నేర్చుకునే అలవాటు కలిగి ఉండాలని జానయ్య అన్నారు.తమ విశ్వవిద్యాలయం లోని సిబ్బంది కి కూడా స్వల్పకాలిక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.అందుకే విశ్వవిద్యాలయం లో తొలిసారి గా సెంటర్ ఫర్ హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్ మెంట్ ని ఏర్పాటు చేసామని తెలిపారు.మనిషి తమ బాధ్యతలు నిర్వర్తించుకుంటూ పోతే అవకాశాలు వాటి అంతట అవే వస్తాయనీ,ఎక్కువ అంచనాలు పెట్టుకుంటే అవి నెరవేరకపోతే నిరాశే మిగులుతుందున్నారు .లక్ష్యాలు ఏర్పర్చుకొని వాటి సాధనకి కృషి చేయాలన్నారు.ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కుప్పకూలిపోవడం వల్ల కూడా నేడు సమాజం లో అనేక సమస్యలు తలెత్తున్నాయని వివరించారు. నేటి ఆధునిక సమాజం లో వివిధ రకాల మానసిక ఒత్తిళ్ళకి ఇటు యువత అటు ఉద్యోగులు గురి అవుతున్న నేపథ్యంలో వ్యక్తిగత వికాసాన్ని మరియు మానసిక స్థైర్యాన్ని పెంపొదించే విధంగా ప్రాథమిక విద్య నుంచే కొన్ని పాఠ్య అంశాలని చేర్చాల్సిన అవసరం ఉందని జానయ్య అభిప్రాయపడ్డారు. అదే విధంగా దేశం లో ఆహార నాణ్యత కి పెద్దగా ప్రాముఖ్యత ఇవ్వకపోవడం వల్ల కల్తీ ఆహారం దైనందిన జీవితం లో భాగం అయింది అని, దీనిని అరికట్టక పోతే మున్ముందు మానవ వనరుల నాణ్యత పై తీవ్ర ప్రభావం ఉంటుందని జానయ్య అన్నారు.ప్రస్తుతం ఆహార భద్రత ,రహదారి భద్రత లకి సరైన ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల అనేక నష్టాలు జరుగుతున్నాయని వీటిని అధిగమించడం పై దృష్టి సారించాలని ఆల్దాస్ జానయ్య సూచించారు.మనిషి జీవితం లో ఫుడ్,మూడ్ లు అవినాభావ సంబంధం కలిగి ఉన్నాయని కార్యక్రమం లో గెస్ట్ ఆఫ్ హానర్ గా పాల్గొని ప్రసంగించిన హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ హెల్త్ సైకాలజీ,స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ జి.పద్మజ అన్నారు.ప్రస్తుతం మనుషుల జీవిత కాలం పెరుగుతున్నప్పటికీ జీవితాల్లో నాణ్యత కొరవడిందన్నారు.మొబైల్ ఫోన్ వల్ల సమాచారం అధికం గా అందుబాటులోకి వచ్చి మనుషులు ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని వివరించారు.డిప్రెషన్,యాంక్సైటీ వంటి పదాలని ప్రతి సందర్భానికి వాడటం సరికాదన్నారు.మెరుగైన సామాజిక జీవనం కోసం ఆహారం,మానసిక ఆరోగ్యం ల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరముందని పద్మజ అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు,బోధనేతర సిబ్బంది కూడా అనేక ఒత్తిళ్ళకి గురి అవుతున్నారని విశ్వవిద్యాలయ కమ్యూనిటీ సైన్స్ ఫాకల్టీ డీన్ డాక్టర్ వి.విజయలక్ష్మి అన్నారు.వాటిని ఎదుర్కొనేందుకు ఇటువంటి శిక్షణా తరగతులు తోడ్పడతాయని తెలిపారు.ఈ కార్యక్రమం లో బోధనా సిబ్బంది,కోర్సు నిర్వహణ బాధ్యులు డాక్టర్ పి.శ్రీదేవి,డాక్టర్ టి.సుప్రజ,డాక్టర్ పి.జానకీ శ్రీనాథ్,డాక్టర్ జి.స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.ఈ ప్రారంభ కార్యక్రమం విశ్వవిద్యాలయం నాలెడ్జ్ మేనేజ్ మెంట్ సెంటర్ హాల్ లో జరిగింది.

## పట్టభద్రుల సమస్యలను

# గాలికొదిలేసిన కాంగ్రెస్




- నిరుద్యోగ పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కిగుణపాఠం చెప్పాలి
- బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్యలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి
- బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్

**కరీంనగర్, ఫిబ్రవరి 25(నినాదం న్యూస్) :** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల్లో భాగంగా నిరుద్యోగుల కు ప్రతి నెల రూ 4 వేలు అందిస్తామని హామీ ఇచ్చి నేడు నిరుద్యోగులందరిని మోసం చేసిందని , నిరుద్యోగుల ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 14 నెలలైనా నిరుద్యోగ భృతి ఇవ్వలేని దుస్థితిలో ఉందని, ఒక్కో నిరుద్యోగికి రూ.54 వేలు ప్రభుత్వం బాకీ పడిందని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ తెలిపారు.మంగళవారం కరీంనగర్ లోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలోఆయనమాట్లాడుతూ నిరుద్యోగ భృతి ఇవ్వలేనోళ్లు నిరుద్యోగ పట్టభద్రుల సమస్యలు ఎలా పరిష్కరిస్తారని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి, ఏటా జాబ్ క్యాలెండర్ లాంటి ప్రధాన అంశాలతో నిరుద్యోగ యువతీ యువకులను నిలువునా మోసం చేసిందన్నారు. పట్టభద్రుల సమస్యల పట్ల గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని , అందుకే నేడు మొఖం లేక ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి కి వచ్చిందన్నారు. గత సీఎంకెసిఆర్అడుగుజాడల్లోనేసీఎం రేవంత్ రెడ్డి నడుస్తున్నారని పేర్కొన్నారు. పట్టభద్రుల సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు . కాంగ్రెస్ పాలనలో పట్టభద్రులకు ఏ లాంటి న్యాయం జరిగే పరిస్థితి కనబడడం లేదన్నారు. నిరుద్యోగ సమాజానికి అండగా నిలిచి , పట్టభద్రుల సమస్య పరిష్కారం కోసం గళం విప్పింది , కొట్లాడింది , ఉద్యమించింది, కేవలం బిజెపి, బీజేవైఎం మాత్రమేనన్నారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం కేవలం బిజెపితోనే సాధ్యమన్నారు. అందుకే జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి అంజి రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఆనాడు 317 జీవో కు వ్యతిరేకంగా కొట్లాడి, ఉపాధ్యాయులకు అండగా నిలిచిన బిజెపికి నేడు ఉపాధ్యాయులు అందరూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని , బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్యకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఈసందర్భంగా కోరారు.ఈకార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్, రాష్ట్ర కార్యదర్శి యువ క్రాంతి, కార్యాలయం కార్యదర్శి అరవింద్,జిల్లా ఉపాధ్యక్షులు బోడ్డు అశోక్,గుండారపు సంపత్,తోట సాయి, అజయ్,సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పారపల్లి శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి ఈసంపల్లి మహేష్,జోన్ అధ్యక్షులు పొన్నాల రామ్, శ్రీమంతుల అక్షయ్,తోట సతీష్ లు పాల్గొన్నారు..


# హర హర మహాదేవ...శంభో శంకర

- జన జాతరకు వేళాయె..
- మహాశివరాత్రి జాతరకు ముస్తాబైన మేళ్లచెరువు
- ఐదు రోజులపాటు ఘనంగా జరగనున్న జాతర
- సుమారు 5 లక్షల మంది భక్తులు హాజరుకానునట్లు సమాచారం..
- ఆకర్షణగా నిలవనున్న భారీ లైటింగ్ ప్రభలు
- ఎడ్ల పందాలకు పెట్టింది పేరు మేళ్లచెరువు
- సూర్యాపేట జిల్లా పోలీసులు భారీ బందోబస్తు





**కోదాడ( మేళ్లచెరువు), (నినాదం న్యూస్):** ఏటేటా పెరిగే శివలింగం..తల మీది నుంచి జాలువారుతున్న గంగాజలం..అర్ధనారీశ్వర అవతారం..పార్వతీ కురుల ఆనవాళు ..చలువరాతి స్థూపాకార లింగం..ఒక్కటా... రెండా.... ఎన్నో అద్భుతాలు,విజ్ఞానశాస్త్రానికే అంతు చిక్కని విశేషాలున్న ఆలయమిది. అంతేకాదు..సాక్షాత్తు కైలాసనాథుడే ఇక్కడ ఇష్టకామేశ్వరీ సమేత స్వయంభు.శంభులింగేశ్వరుడిగా వెలిశాడని పురాణ కథలు చెప్తున్నాయి. ఇన్నివిశేషాలు ఉన్న ఈ ఆలయం . సూర్యాపేటజిల్లా మేళ్లచెరువు గ్రామంలో ఉంది. మేళ్లచెరువు శివాలయాన్ని కాకతీయులు క్రీస్తుశకం.1311 లో నిర్మాణం చేసినట్లు ఇక్కడున్న శిలాశాసనంలో రాసి ఉంది. ఈ ఆలయానికి సంబంధించిన ఒక పురాతన కథ కూడా ప్రచారంలో ఉంది. ఈ క్షేత్రం వెయ్యి ఏండ్ల చరిత్ర కలిగిన అత్యంత ప్రాచీన ఆలయంగా గుర్తింపు పొందింది. ఇష్టకామేశ్వరి సమేత స్వయంభు లింగేశ్వర స్వామి దక్షిణ కాశీగా ప్రసిద్ధి. దేశంలోనే అతికొద్ది దర్శనీయ దైవ క్షేత్రాలలో ఇది ఒకటి. ఈ ఆలయంలో స్వామి లింగాకారంలో కొలువై ఉన్నాడు. ఇక్కడ శివలింగంప్రత్యేకత ఏమిటంటే ప్రతి సంవత్సరం కొంత శివలింగం పెరుగుతూ ఉంటదని స్థానికులు చెపుతూ ఉంటారు. శివలింగంమీద ఒక చిన్న రంధ్రం ఉంది. అందులో ఎప్పుడూ నీళ్లు ఉంటాయి అందులో నీళ్లు ఎన్నిసార్లు తీసిన మళ్లీ జల ఊరుతూనే ఉంటుంది.అందుకే సాక్షాత్తు గంగమ్మ కొలువై ఉందని చెబుతుంటారు. ద్వీలింగం కావడం వల్ల సగభాగం పార్వతి దేవి మరో సగభాగం శివుడుగా అర్ధనారీశ్వర రూపంలో స్వామివారు ఇక్కడ దర్శనమిస్తారు. శివలింగానికి ఐదు చోట్ల బొట్టు పెట్టినట్లు ఒక మార్కు ఉంటుంది. శివలింగం పెరుగుతున్న కొద్దీ ఆరో బొట్టు ఏర్పడుతుంది. వెనుక భాగంలో పార్వతి దేవి అమ్మవారి కురుల ఆనవాళ్లు కనిపిస్తాయి. పూర్వం గొల్లకుంట అనే పల్లెలోని గొల్లలు పశువులు కాస్తూ బతికేవాళ్లు. వాళ్లకు ఒక గుండ్రని రాయి కనిపించింది. అది పశువుల కొట్టంలో అడ్డంగా ఉండటంతో దూరంగా తీసి వదిలేశారు. ఇదే పదేపదే జరిగేది. ఒకరోజు వాళ్ళ పశువు ఓ కామదేవుడు నిత్యం రాయిపై పొదుగుపాలు పోయడం వాళ్లు గమనించారు. అప్పుడే వాళ్లకు శివుడు కలలో దర్శనమిచ్చి రాయి రూపంలో ఉన్నది నేనే నాకు ఆలయాన్ని కట్టండి అని చెప్పారు. దీంతో అక్కడ స్వయంభు శివాలయం కట్టించారు."



**జాతరకు ముస్తాబైన ఆలయం...**

మేళ్లచెరువు స్వయంభు శంభులింగేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి జాతరకు ముస్తాబైంది. ఫిబ్రవరి 26 నుంచి ఐదు రోజుల పాటు స్వామి వారి బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాలకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 5 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగం ఏర్పాట్లను పూర్తి చేసింది.మేళ్లచెరువు జాతర అంటే ఎడ్ల పందాలకు పెట్టింది పేరు. ఎడ్ల పందాలు, బండ లాగుడు పోటీలకు తెలంగాణ, ఏపీ నుంచి లక్షలాది మంది తరలివస్తారు. భారీ లైటింగ్ ప్రభలు జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. జాతరకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.



**5 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం..**

ఈ దేవాలయం పురాతన దేవాలయం కావడం.. ఇక్కడ 5 రోజుల పాటు నిర్వహించే ఎద్దుల పందాలు విద్యుత్ అలంకరణతో ఏర్పాట్లను చూసేందుకు భక్తులు వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున హాజరు కానున్నట్లు కమిటీ నిర్వహకులు తెలిపారు. సుమారు 5 లక్షలకు పైగా భక్తులు వస్తారని అంచనా వేసి దానికి తగ్గట్టుగా ఏర్పాటు చేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు . అంకురార్పణతో మొదలై అభిషేకాలు మహాన్యాసకపూర్వ రుద్రాభిషేకంతో కుంకుమార్చనలు రథోత్సవం నిత్య పూజలతో చివరి రోజు పూర్ణాహుతి పవళింపు సేవ కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయి .

**ఆకర్షణగా నిలవనున్న ఎడ్ల పందాలు**

మేళ్లచెరువు జాతర అంటే ప్రజలకు గుర్తుకొచ్చేది ఎడ్ల పందాలు. ఇక్కడ పందాలకు ప్రత్యేక సంతరించుకుంది. తెలంగాణ ఆంధ్ర ,కర్ణాటక రాష్ట్రాల నుండి 8 విభాగాలలో 200 జతల ఎడ్లు పోటీలలో పాల్గొననున్నాయి. ఎద్దుల పందెల కోసం ప్రత్యేకంగా కోర్టును ఏర్పాటు చేసి దానిలో బండలను ఏర్పాటు చేశారు. ఎద్దుల బల ప్రదర్శనకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ నిర్వహకులు చేస్తున్నారు. ఈ పందెలలో గెలుపొందిన ఎడ్ల జతల వారికి లక్షల విలువ చేసే బహుమతులు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు .

**విద్యుత్ కాంతులతో..**

భక్తులను ఎక్కువగా ఆకర్షించేది ప్రభల ఊరేగింపు..ఈ శివాలయానికి ప్రత్యేక ఆకర్షణ శివరాత్రి రోజు రాత్రి సుమారుగా 10 విద్యుత్ ప్రభలు 50 అడుగుల ఎత్తైన ప్రభలపై ఆకర్షణమైన లైటింగ్ ఏర్పాటు చేసి వాటిపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. వీటిని చూసేందుకు రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు వస్తారు. జాతర ఏర్పాట్లలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది.

**ఎస్పీ పర్యవేక్షణలో భారీ బందోబస్తు...**


ఈ జాతరకు మంత్రులతో పాటు ఎంపీలు ఎమ్మెల్యేలు, వివిధ హోదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ముఖ్య నాయకులు వివిధ శాఖల అదికారులు పాల్గొంటుననున్నారు. దీంతో శాంతిభద్రతలు, ట్రాఫిక్ దృష్టిని ఉంచుకొని సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పర్యవేక్షణలో బారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు. వాహనాలకు పార్కింగ్ స్థలాలను గుర్తించి చదును చేసి ఉంచామని కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి తెలిపారు .పారిశుధ్యం దృష్టిలో ఉంచుకొని పారిశుధ్య కార్మికులతో పనులను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే టెంపరరి టాయ్‌లెట్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అత్యవసర వైద్య సేవలకోసం మెడికల్ క్యాంప్‌లను ఏర్పాటు చేసి 108ను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. 24 గంటలు సేవలు అందించే విధంగా షిఫ్టులవారీగా వైద్య సిబ్బందితో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నట్లు వైద్యాధికారి తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు 5 రోజులు వివిధ పార్టీల నాయకులు వేరువేరుగా అన్నదాన కార్యక్రమాలు చేపట్టనున్నారు

**పుణ్యక్షేత్రాల పుట్టినిల్లు...**

ఈ శివాలయానికి వచ్చిన భక్తులు మేళ్లచెరువులో ఉన్న మరికొన్ని విశిష్టమైన ఆలయాలు దర్శించుకోవచ్చు. ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చే వెంకటేశ్వరుడు, అరుదైన రాహుకేతు ఆలయంతో పాటు తెలుగు రాష్ట్రాల్లోనే ఎత్తయిన పంచముఖ ఆంజనేయుడిని దర్శించుకోవచ్చు. మేళ్ల చెరువుకు సమీప గ్రామం రేవూరులో పంచపాండవుల ఆలయం, చండీ పీఠ వ్యవస్థాపకుల పర్యవేక్షణలోని వనదుర్గ అమ్మ, పురాతన సంతాన సోమేశ్వర ఆలయం చూడొచ్చు. మేళ్లచెరువు వెళ్తే చూసేందుకు చాలానే ఆలయాలు ఉన్నాయి.

**మేళ్లచెరువు జాతరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు...**

: మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని మేళ్లచెరువు శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి జాతరకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు కోదాడ డిపో మేనేజర్ శ్రీహర్ష తెలిపారు. ఈ నెల 25,26,27 తేదీలలో కోదాడ నుండి మేళ్లచెరువు కు 20బస్సులు, హుజూర్ నగర్ నుండి మేళ్ల చెరువు కు 10 బస్సులు తిరగనున్నట్లు తెలిపారు. ప్రతీ 10ని. లకు ఒక బస్సు అందుబాటులో ఉంటుందన్నారు.మహిళా ప్రయాణికులు ఆధార్ కార్డు చూపించి జీరో టికెట్ తీసుకొని ప్రయాణించవచ్చు.



# గర్భాశయ క్యాన్సర్ చికిత్సలో యశోద మరో ఘనత

**-రేడియేషన్ థెరపీ పద్ధతితో గర్భాశయ క్యాన్సర్ కు చెక్**
**-రేడియేషన్, కిమో, బ్రాకి థెరపీ లతో ప్రత్యేక చికిత్సలు**
**-ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తిస్థాయిలో చికిత్స**




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** క్యాన్సర్ చికిత్సలో మలక్ పేట యశోద ఆసుపత్రి వారు మరో ఘనతను సాధించారు. రేడియేషన్ థెరపీ పద్ధతితో గర్భాశయ క్యాన్సర్ కు చెక్ పెడుతున్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జాజు రెస్టారెంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఆర్. నివాళిక మాట్లాడుతూ సూర్యాపేట మండలానికి చెందిన బిక్షమ్మ, మైసమ్మ, మంగమ్మ, గర్భాశయ, క్యాన్సర్ తో బాధపడుతూ తమ ఆసుపత్రిలో చేరగా సిటీ, ఎమ్మారై ,పిఈటిసిటి, బయాప్సీ లాంటి విధానాలలో సమగ్రంగా పరీక్షలు నిర్వహించి రోగులకు అధునాతన రేడియేషన్ థెరపీ, వారానికి ఒకసారి కీమోథెరపీ బ్రాకీ థెరపీలతో ప్రత్యేక చికిత్సను అందించి వారిని పూర్తిస్థాయిలో ఆరోగ్యవంతులుగా చేశామని తెలిపారు .చికిత్స చేయించుకున్న ఆరు సంవత్సరాల తర్వాత వాళ్ళ ఆరోగ్యం పూర్తిస్థాయిలో నిలకడగా ఉండడంతో మీడియా సమావేశాన్ని నిర్వహించి వివరాలను వెల్లడించారు. క్యాన్సర్ తో ఎటువంటి ముప్పు ఉండదని ముందుగా గుర్తిస్తే మహమ్మారిని జయించవచ్చని తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్సలను తమ ఆసుపత్రిలో అందిస్తున్నామని పేర్కొన్నారు. భారత మహిళల్లో సాధారణంగా గర్భాశయ క్యాన్సర్ రెండవ అతి సాధారణ క్యాన్సర్ అని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో, పేద ప్రజలలో ఎక్కువగా కనిపిస్తుందని గర్భాశయ క్యాన్సర్ బారిన పడుతున్న మహిళలు సంవత్సరానికి 67 వేల మంది చనిపోతున్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా అత్యాధునిక పరికరాలతో చికిత్సను అందిస్తున్నామని ముందుగా గుర్తిస్తే ఎటువంటి రోగాన్ని సైతం నివారించవచ్చని అన్నారు. మంచి ఆహారం వ్యాయామం మెడిటేషన్ చేయడం ద్వారా సంతోషకరమైన జీవితాన్ని గడపవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గోరుకంటి పవన్ ,యూనిట్ కె. శ్రీనివాస్ రెడ్డి ,చిదుర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ మహా శివరాత్రి వేడుకలకు సింగరేణి రెస్క్యూ బృందం




**.8ఇంక్లైన్ కాలనీ, ఫిబ్రవరి 25, నినాదం న్యూస్:** వేములవాడలోని శైవ క్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర దేవాలయంలో మహా శివరాత్రి వేడుకలలో సింగరేణి రెస్క్యూ బృందం తమ యొక్క సేవలను అందించడానికి రామగుండం రెస్క్యూ స్టేషన్ నుండి బయలుదేరి వెళ్లారు. శ్రీ రాజరాజేశ్వర ఆలయ ఇ.ఓ విజ్ఞప్తి మేరకు సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఐఆర్ఎస్ ఆదేశాల మేరకు 18 మంది తో కూడిన రెస్క్యూ బృందం వేములవాడ కు వెళ్లారు. వారు 3 రోజులు పాటు దైవ దర్శనం కోసం వచ్చే భక్తులకు రెస్క్యూ కవరేజ్ మరియు ప్రథమ చికిత్స సేవలు అందించడం జరుగుతుంది.

## విద్యార్థులు... గురువులైన వేళ



**నూతనకల్ ఫిబ్రవరి 25(నినాదం న్యూస్):** విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. మండల పరిధిలోని అలుగునూరు ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం జరిగింది. గురువులుగా ఉత్తమ ప్రతిభ చూపిన వారికి ప్రధానోపాధ్యాయుడు ఉప్పు నాగయ్య బహుమతులు అందజేసి అభినందించారు. భవిష్యత్తులో ఉత్తములుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వర్, శ్రీనివాస్,రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**సూర్యాపేట ప్రతినిధి ఫిబ్రవరి 25 ( నినాదం న్యూస్):** అలుగు నూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశా లలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. విద్యార్థులు ఉపాధ్యాయు లుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. శాసన సభ్యులు, కలెక్టర్, డీఈవో ,ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయుల పాత్రలతో వ్యవహరించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పు నాగయ్య ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వర రావు, లింగాల శ్రీనివాస్ ,రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## ఆలోచన ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**కోదాడ/చిలుకూరు,ఫిబ్రవరి 25 ( నినాదం న్యూస్):** చిలుకూరు మండలం ఆచార్యగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులకు ఆలోచన ఫౌండేషన్ ఆధ్వర్యంలో 6000 రూపాయలతో స్టడీ మెటీరియల్ ను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి నాగరాజు మాట్లాడుతూ..విద్యార్థిని విద్యార్థుల స్టడీ మెటీరియల్ వినియోగించుకుని, కష్టపడి చదివి పదో తరగతి లో మంచి మార్కుల తో ఉత్తీర్ణత సాధించాలని కోరారు.జీవితంలో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించి పాఠశాలకు, కన్న తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తు లో ప్రతి ఏడాది 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఫౌండేషన్ తరపున స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తామన్నారు. గతంలో కూడా ఈ పాఠశాల అభివృద్ధిలో భాగంగా మైకు , విద్యార్థులకు ఉపయోగపడే పలు వస్తువులను పంపిణీ చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్లు రామిరెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి , మాజీ విద్యా కమిటీ చైర్మన్ మైలారిశెట్టి నాగమణి, గ్రామ పెద్దలు రిటైర్డ్ ట్రెజరీ ఆఫీసర్ మైలారి శెట్టి పెద ఎలమందయ్యా రిటైర్డ్ ఉపాధ్యాయులు బొల్లెపల్లి రామయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## చిన్ననాటి మిత్రుడు మృతి బాధాకరం

**-మిత్రుడు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటా**
**-తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్**



**కోదాడ, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** కలిసి చదువుకున్న మిత్రుడి అకాల మరణం బాధాకరమని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో ఆయన పర్యటించారు. గ్రామానికి చెందిన పూసపాటి వీర నరసింహారెడ్డి ఈనెల 19వ తారీఖున మృతి చెందాడు. అందుబాటులో లేకపోవడంతో మిత్రుడు మరణించిన రోజు రాలేకపోయానని తెలిపారు. మంగళవారం నరసింహారెడ్డి స్వగ్రామంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మిత్రుడు కుటుంబానికి అనివిధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి సీనియర్ నాయకులు పందిరి వీరయ్య, ఐతన బోయిన వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు అఫ్జల్, మట్టపల్లి పుల్లయ్య గౌడ్, నాయకులు మట్టపల్లి సైదులు భూక్య బోస్, రాజమోహన్ రెడ్డి ,ఎస్ డి సైదా ,ఎస్ కే కమల్, గోవర్ధన్ రెడ్డి ,ఏడుకొండలు పాల్గొన్నారు.

# గొయ్యిని పూడ్చిన మున్సిపల్ అధికారులు

నాడు



నినాదం ఎఫెక్ట్

నేడు



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** గొయ్యిని పూడ్చేది ఎప్పుడు సారు.... అనే శీర్షిక ఈనెల 11 నినాదం దినపత్రికలో ప్రచురి తం అయిన కథనానికి మున్సి పల్ కమిషనర్ మహ మ్మద్ నియాజ్ స్పందించాడు. సుల్తానా బాద్ మండల కేంద్రంలోని శంకర్ లింగం కిరాణా షాప్ వద్ద సిసి రోడ్డు నిర్మాణం చేపట్టి త్రాగునీటి పైప్ లైన్ వాల్ మరమ్మత్తు నిమిత్తం గొయ్యిని త్రవ్వా రు. మూడు నెలలు గడిచిన మరమ్మత్తు చేయ లేదు గొయ్యిని పూడ్చ లేదు. గొయ్యిని పూడ్చేది ఎన్నడు... సారు...నినాదం కథనంతో మున్సిపల్ అధికారులు స్పందించి గొయ్యిని పూడ్చారు. నినా దం దిన పత్రికకు ప్రజలు కృతజ్ఞతలు తెలియ జేశారు.

# పోలీసుల చేయూత... ముళ్ల పొదలు తొలగింపు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):**
కొమరం భీం జిల్లా కౌటాల మండలం తాటిపల్లి కుర్తాలో మహాశివరాత్రి ని పురస్కరించుకొని జాతర జరగనుంది. జాతరకు వచ్చిపోయే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కౌటాల ఎస్సై మధుకర్ ఆధ్వర్యంలో పోలీసులు చేయూతనిస్తున్నారు. మండల కేంద్రం నుండి తాటిపల్లి గ్రామం సిద్ది హనుమాన్ దేవాలయం వరకు రోడ్డు పక్కన ఉన్న పొదలను పోలీసులు తొలగించారు. మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా , రోడ్డు ప్రమాదాలు కాకుండా ముందు జాగ్రత్తగా రోడ్డు పక్కన ఉన్న చెట్ల పొదలను కౌటాల ఎస్ ఐ నాయిని మధుకర్ ఆధ్వర్యంలో పోలీసులు తొలగించారు. 5 రోజులుగా జరిగే జాతర మహెూత్సవానికి వందల సంఖ్యలో వాహనాలు వస్తాయని, ముందస్తుగానే ట్రాఫిక్ కి ఇబ్బందులు కాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎస్ఐ తెలిపారు. తాటిపల్లి కుర్తా ఆలయంలో జరిగే జాతర మహెూత్సవం కార్యక్రమానికి గత వారం రోజులుగా ప్రతి విషయాన్ని క్షుణ%శీ%గా పరిశీలించుకుంటూ రవాణాసౌకర్యం, గంగా స్నానాలు చేసే ప్రదేశము, అన్నదానం, భక్తుల కోసం టెంట్లు వేయడంలాంటి ఏర్పాట్లను ప్రతి క్షణం పర్యవేక్షిస్తూ కమిటీ వారికి ఎస్ఐ మధుకర్ సూచనలు చేస్తున్నారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో ముక్కులు చెల్లించుకోవాలని ఎస్ఐ మధుకర్ సూచించారు.

# అంగన్వాడీల పక్షాన ప్రభుత్వంతో ఎర్రజెండా పోరాడుతుంది







**- కలవేన శంకర్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కార్యవర్గ సభ్యుడు**

**చెన్నూర్ ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):**
అంగన్వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ఎర్రజెండా పార్టీ అంగన్వాడీల పక్షాన నిలిచి ప్రభుత్వంతో పోరాడుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కార్యవర్గ సభ్యుడు కలవేన శంకర్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చెన్నూరు పట్టణంలోని తాపీ భవన నిర్మాణ సంఘ కార్యాలయంలో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ముఖ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అంగన్వాడి టీచర్లకు మరియు హెల్పర్లకు కనీస వేతనాలు చెల్లించాలని, మినీ టీచర్లకు మెనూ వేతనాలు రావడం లేదని, వాటిని వెంటనే ప్రభుత్వం చెల్లించాలని, గత ఆరు నెలల క్రితం రిటైర్డ్ అయిన టీచర్లు మరి ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్ కింద టీచర్లకు 2లక్షల రూపాయలు, ఆయాలకు 1లక్ష రూపాయలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన ఫోన్లు పనిచేయని నేపథ్యంలో ట్యాబ్స్ వచ్చేవరకు టీచర్ల మీద ఒత్తిడి తీసుకురావద్దని ఆయన కోరారు. రిటైర్డ్ అయిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్ తొందరగా వచ్చే విధంగా ప్రభుత్వం కార్యాచరణ ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్ మరియు ఆయాల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అర్హులైన టీచర్లకు సూపర్వైజర్ టెస్ట్ నిర్వహించి ప్రమోషన్లు ఇవ్వాలని, ప్రతినెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కనుగుణంగా టీచర్ కు 26 వేల రూపాయలు, ఆయాకు 18 వేల రూపాయల వేతనాలు ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న ఆరోగ్యలక్ష్మి బిల్లులు, ఈవెంట్ బిల్లులు, గ్యాస్ బిల్లులు, టీఏ, డీఏ మరియు ఇంటి అద్దెలు ఎప్పటికప్పుడు చెల్లించాలని, ఇప్పటికే పని చేస్తున్న ఆయాలకు వయస్సుతో నిబంధన లేకుండా ప్రమోషన్లు కల్పించాలని శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఏఐటీయూసీలో చేరుతున్న పలువురు అంగన్వాడి టీచర్లు మరియు హెల్పర్లకు కండువాలు కప్పి సంఘంలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, మేకల దాసు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖలిందర్ ఆలీ ఖాన్, రేగుంట చంద్రశేఖర్, నెన్నెల సమ్మయ్య, బడికల మధునయ్య, తోకల సరస్వతి, భూపతి రమ, తిరుమల, బోల్లం లక్ష్మి, దాసరి లక్ష్మి, నూక విజయ, రాజేశ్వరి పాల్గొన్నారు.

# వి.ఎస్.ఆర్ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ప్లేసెమెంట్ డ్రైవ్




**జమ్మికుంట, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్) :**
హుజురాబాద్ మండలం సింగాపురంలోని వి.ఎస్.ఆర్ డిగ్రీ కళాశాలలో మంగళవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు జరిగాయి. వి. ప్రాసెస్ మల్టిపుల్ కెరియర్ సర్వీసెస్, యాక్సిస్ బ్యాంక్, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్, ఫీన్ వర్స్ , ఎస్ ఎస్ ప్లస్, ఐటీ సొల్యూషన్స్ , ఫిన్వర్జ్ కంపనీల ఎచ్. ఆర్. మేనేజర్లు కందుకూరి సత్యనారాయణ, కొరిమి పీతాంబర్, వినయ్ తదితరులు రాత పరీక్ష ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ క్యాంపస్ ప్లేస్మెంట్స్ కు కళాశాలలో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్న 82 మంది విద్యార్థులు హాజరయ్యారు. కాగా ఇందులో 35 మంది విద్యార్థులను ఉద్యోగాల నిమిత్తం కంపెనీలు ఎంపిక చేసుకున్నాయి. ఉద్యోగులకు ఎంపికైన విద్యార్థులను వి ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల సెక్రటరీ, మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వొడితల ఇంద్రనీల్, ప్రిన్సిపాల్ వి.వి.ఎన్. హనుమకుమార్ తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వి. ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శనిగరపు రజిత, ప్లేస్మెంట్స్ ఆఫీసర్ తాళ్ళపల్లి అజయ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ పొతిరెడ్డి హరీష్, భాస్కర్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

**విద్యార్థులు నైపుణ్యం పెంపొందించుకోవాలి**
**-మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**

డిగ్రీ విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని, తద్వారా వారికి విస్తృతమైన ఉపాధి అవకాశాలు కార్పొరేట్ రంగంలో ఉన్నాయని వి ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే వి సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. వి ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు క్యాంపస్ ప్లేస్మెంట్స్ ఎంపిక కావడం హర్షణీయమని అన్నారు. విద్యార్థులు కార్పొరేట్ ఉద్యోగాలకు సంబంధించి నైపుణ్యాలను పెంచుకోవాలని అన్నారు. కేవలం కార్పొరేట్ రంగంలోనే కాకుండా ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలైన గ్రూప్ వన్ గ్రూప్ టు వంటి నోటిఫికేషన్ లపై కూడా దృష్టి పెట్టాలని శిక్షణ తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన శిక్షణను కళాశాల అందిస్తుందని అన్నారు.

# పోలింగ్ కు సర్వం సిద్ధం

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** మెదక్ - నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నికలకు సర్వం సిద్ధం చేశామని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలోని ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగనున్న పోలింగ్ కొరకు బ్యాలెట్ బాక్స్ లు, ఎన్నికల సామాగ్రి పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఎన్నికల పోలింగ్ నిర్వహణ కొరకు ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, పట్టభద్రుల ఎన్నికల కొరకు 48 జంబో బ్యాలెట్ బాక్స్ లు కేటాయించగా అందులో 8 అదనపు బాక్స్ లు, 48 స్మాల్ బ్యాలెట్ బాక్స్ లు కేటాయించగా అందులో 8 అదనపు బాక్స్ లు ,ఉపాధ్యాయుల ఎన్నికల కొరకు 44 స్మాల్ బ్యాలెట్ బాక్స్ లు కేటాయించగా అందులో 8 అదనపు బాక్స్ లను కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 40 పట్టభద్రులు, 18 ఉపాధ్యాయ ఎన్నికల కొరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 26వ తేదీన ఉదయం 10 గంటలకు ర్యాండమైజేషన్ ప్రక్రియలో కేటాయించిన ప్రకారంగా బ్యాలెట్ బాక్స్ లు ఇతర సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని, భద్రతా చర్యల మధ్య పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతిలాల్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాజేశ్వర్, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేలాల జాతరకు భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన జైపూర్ ఏసిపి



జైపూర్ మండలంలోని వేలాల గ్రామ సమీపంలో గల గుట్టపై స్వయంభుగా వెలిసిన శ్రీ గట్టు మల్లన్న జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు.ప్రతి ఏటా ఈ జాతరలో 2 నుంచి 3 లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని ముక్కలు చెల్లించుకుంటారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను పూర్తిచేసిన ఎండోమెంట్ శాఖ అధికారులు.జాతరలో అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు.రామగుండం కమిషనర్ ఆదేశాను సారం 24 గంటల భద్రత ఏర్పాట్లలో భాగంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి భారీ బందోబస్తు మధ్య మానిటరింగ్ చేస్తున్నట్టు తెలిపిన జైపూర్ ఏసిపి.



# ఓటర్ లిస్టులో అవకతవకలు...?

**-ఎలక్షన్ కమిషన్ సీరియస్**
**-విచారణ చేసిన అనంతరం... మఠంపల్లి ఎంపీడీఓ ఎంపీఓ, కార్యదర్శి సస్పెండ్**




**కోదాడ (మఠంపల్లి)నినాదం న్యూస్:** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్.. ఎంపీఓ నరేష్ తోపాటు( చెన్నాయి పాలెం) క్రింద తండ గ్రామపంచాయతీ కార్యదర్శి బాల సైదాను సస్పెండ్ చేస్తూ అలాగే అక్కడ ప్రస్తుతం పనిచేస్తున్న గ్రామ కార్యదర్శి ప్రవీణ్ తో పాటు గతంలో పనిచేసిన విజయలక్ష్మి దేశం రాజ్ లను డిపిఓ ఆఫీసుకు అటాచ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఉత్తర్వులు జారీ చేశారు. మఠంపల్లి మండలం కింది తండా గ్రామంలో ఓటర్ల జాబితాలో అధికారులు వార్డుల సక్రమంగా ఎంపిక చేయలేదని అలాగే పై తండకు సంబంధించిన 40 ఓట్లను కింది తండా గ్రామంలో చేర్చారని కింది తండ గ్రామానికి చెందిన భూక్య బాబురావు నాయక్ ఎన్నికల కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లగా ఓటర్ల జాబితాను పరిశీలించాలనీ ఉన్నతాధికారులు ఆదేశించారు. కానీ ఎంపీడీఓ ఎంపీఓ గ్రామపంచాయతీ కార్యదర్శి అంతా సక్రమంగానే ఉందని అధికారులకు రిపోర్ట్ చేసి అలాగే ఓటర్ల జాబితా ఎంపిక చేయడంతో మళ్లీ ఆ గ్రామానికి చెందిన భూక్య బాబురావు నాయక్ అనే వ్యక్తి ఓటర్ల జాబితాను మార్పు చేయకుండా అలాగే ఫైనల్ లిస్ట్ చేశారని ఎన్నికల కమిషనర్ కు ఫిర్యాదు చేయగా దీనిని పరిగణంలోనికి తీసుకున్న ఎలక్షన్ కమిషనర్ సీరియస్ తీసుకొని విచారణ చేసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాల్సిందిగా సూర్యాపేట జిల్లా కలెక్టర్కు ఆదేశించడంతో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు మఠంపల్లి మండలం ఎంపీడీవో ఎంపీఓ కింది తండ గ్రామపంచాయతీ కార్యదర్శి ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.... ఇది ఇలా ఉండగా ప్రస్తుతం సస్పెండ్ అయిన మఠంపల్లి ఎంపీడీవో శ్రీనివాస్ ను అనంతగిరి మండల ఎంపీడీవో గా నియమిస్తూ ఈనెల 11వ తారీఖున ఉత్తర్వులు జారీ అయ్యాయి. అప్పటినుంచి శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టలేదు. ఈ సమయంలోనే మఠంపల్లి నుండి సస్పెండ్ కావడంతో ప్రస్తుతం అనంతగిరి ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టే అవకాశం లేదు. తిరిగి మరల నూతన ఎంపీడీవోను అనంతగిరి మండలానికి కేటాయించనున్నారు.

# దాతల సహకారం అభినందనీయం



**చింతపల్లి ,ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్) :** అంగన్వాడి కేంద్రాలకు దాతలు వివిధ వస్తువులు విరాళంగా అందజేయడం ఎంతైనా అభినందనీయమని సిడిపిఓ. సక్కు భాయి అన్నారు.మండల కేంద్రంలోని ఐదవ అంగన్వాడీ కేంద్రానికి గ్రామానికి చెందిన వందనపు సౌమ్య ప్రవీణ్ కేంద్రానికి వేసవి కాలానికి అనుగుణంగా నీటి కోసం స్టీల్ డబ్బాను మంగళవారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ చిన్నారుల తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాలకు వివిధ రకాల వస్తువులను విరాళంగా అందజేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పార్వతి, అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఆర్ .పద్మావతి, హెల్పర్ హసీనా, చిన్నారుల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్యను అందించాలి




**చౌటుప్పల్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** నేటి సమాజంలో విలువలతో కూడిన విద్యను అందించాల్సిన అవసరం ఎంతగానో ఉందని ధర్మ జాగరణ షా సంయోజక్ జనరల్ సెక్రటరీ లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. గ్రీన్ గ్రోవ్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఎస్ఎం రెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈసందర్భంగా లక్ష్మికాంత్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం మార్కులతో కూడిన బట్టి చదువు అవసరం లేదని ప్రస్తుత సమాజంలో విద్యా విధానం ఏ విధంగా ఉందో తెలియజేశారు. ప్రాశ్చాత్య సంస్కృతులు భారత సంస్కృతి పై దాడి చేస్తున్నాయని వాటి నుండి తమ పిల్లలను కాపాడుకుంటూ తల్లిదండ్రులు మెలగాలని విద్యార్థుల ఎదుగుదలలో తల్లి పాత్ర ప్రముఖమైనదని అన్నారు. శివాజీని తీర్చిదిద్దిన తల్లి జిజియా బాయ్ లాగా ప్రతి తల్లి ఉండాలని ఆశించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి గురువారావు , ప్రముఖ సినీ సీరియల్ కళాకారిని రాగిణి ,ప్రముఖ సినీ ఆర్టిస్ట్ వేణు శ్రవణ్ , అనిల్‌రెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవ సలహాదారు బండి అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

# ద్విచక్ర వాహనం టాటా ఏసీ ఢీ





**-ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు**
**-కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**

**కోదాడ, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** ద్విచక్ర వాహనం టాటాఏసీ ఢీకొని ఒకరు మృతి చెంది మరొకరికి గాయాలైన సంఘటన కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండ విజయవాడ కోదాడ రహదారిపై మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో టీచర్లుగా పనిచేస్తున్న మంత్రి ప్రగడ కనకేశ్వర శర్మ (55) కుక్కడపు పుల్లయ్య ఇద్దరు ద్విచక్ర వాహనంపై కొమరబండలోని ప్రభుత్వ పాఠశాలలో ఓ ప్రాజెక్ట్ పనిమీద వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో మార్గమధ్యంలోని కొమరబండ రహదారిపై హైదరాబాద్ నుండి కోదాడకు వస్తున్న టాటా ఏసీ వాహనం ఢీకొట్టడంతో కనికేశ్వర శర్మ అక్కడక్కడ మృతి చెందాడు.. కుక్కడపు పుల్లయ్యకు గాయాలయ్యాయి. మృదేహాన్ని పంచనామా నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారుమృతుని సోదరుడు శ్రీధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు

# ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయాలను కలిగి ఉండాలి



**చౌటుప్పల్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయాలను కలిగి ఉండాలని శ్రీగాయత్రి విద్యాసంస్థల చైర్మన్ బండారు మయూరిరెడ్డి అన్నారు. శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థులు మ్యూజికల్ ఎక్టసీ (గెట్ టూ గెథర్) జయశ్రీ గార్డెన్‌లో నిర్వహించారు. ఈసందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ బండారు మయూరిరెడ్డి , కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి ,ప్రిన్సిపాల్ చెన్నగాని ఆంజనేయులు మాట్లాడుతూ, విద్యార్థులంతా క్రమశిక్షణతో మెలగాలని, చదువుల్లో బాగా రాణించాలని, ఉన్నతమైన చదువులు అభ్యసించాలని అన్నారు. ఆటల్లో, పాటల్లో ముందు ఉండాలని, తల్లితండ్రులకు, గురువులకు పేరు తేవాలని, చెడు మార్గల్లో యువత వెళ్ళరాదని, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలని, భావి తరాలకు అందించాలని తెలియజేసారు. తదనంతరం విద్యార్థులందరు నృత్యాలతో, పాటలతో, ఉపన్యాసాలతో, ఆటలతో, క్యాట్ వాక్ లతో అలరించారు. అనంతరం విద్యార్థులకు చైర్మన్ బండారు మయూరి రెడ్డి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ దయాకర్ ,స్కూల్ ప్రిన్సిపాల్ కోడెల ఆంజనేయులు ,అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి




**చౌటుప్పల్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** చౌటుప్పల్ పట్టణంలో తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నుండి ప్రజల ప్రాణాలను కాపాడాలని ట్రాఫిక్ సీఐ విజయమోహన్‌కు డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ మాట్లాడుతూ వలిగొండ ఎక్స్ రోడ్డు, తంగడపల్లి చౌరస్తా, చౌటుప్పల్ బస్ స్టాండ్ సర్కిల్లో ఇరువైపులా ట్రాఫిక్ కానిస్టేబుళ్లను ఏర్పాటు చేయాలని, సర్కిళ్లలో జీబ్రా లైన్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఉదయం 7 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ట్రాఫిక్ సిబ్బందిని నియమించాలని అన్నారు. అదే విధంగా పండుగ సమయాలలో, అదనపు ట్రాఫిక్ సిబ్బందిని నియమించాలని, రోడ్డు ప్రమాదాల నుండి ప్రజలను రక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ , జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖయ్యుమ్,నాయకులు రత్నం శ్రీకాంత్, పల్లె శివకుమార్, నేరడి మహేష్, ఖాసీం పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఉచితంగా అంత్యక్రియలు

**-నేడు మహా ప్రస్థానం ప్రారంభం**



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 25(నినాదం న్యూస్):** జిల్లా కేంద్రంలోని గోదావరి నది ఒడ్డున నిర్మించిన మహా ప్రస్థానం బుధవారం ప్రారంభిస్తున్నట్టు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆదివారం నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పలు సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. మహా ప్రస్థానంలో పేదవారికి రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా అంత్యక్రియలు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు



**మంచిర్యాల ప్రతి నిధి, ఫిబ్రవరి 25(నినాదం న్యూస్):** మహా శివరాత్రి పురస్కరించుకొని మంచిర్యాల పట్టణంలోని గోదావరి నది తీరాన పుణ్య స్నానాలకు విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను చేయాలని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు. మంగళవారం ఏర్పాట్లకు ఆయన పరిశీలించారు. సంబంధిత అధికారులకు పలు సూచనలను అందజేశారు.